క్లుప్తంగా

పేదలకు దుప్పట్లు పంపిణీ


దుప్పట్లు పంపిణీ చేస్తున్న నరసింహ, సభ్యులు

మోతీనగర్: నూతన సంవత్సరం సందర్భంగా ధరిత్రి ఫౌండేషన్ ద్వారా పేదలకు దుప్పట్లు, అనాథలకు నిత్యావసర వస్తువులు అందజేశారు. మూసాపేట, బాలానగర్, బోయినపల్లి, కొంపల్లి, సికింద్రాబాద్, ముషీరాబాద్, అమీర్‌పేట్ ప్రాంతాల్లో దుప్పట్లు పంపిణీ చేసినట్లు ఫౌండేషన్ వైస్ చైర్మన్ నరసింహ పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, సభ్యులు, ఆంజనేయులు, శ్రీనివాసరెడ్డి, అనురాగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి


బిల్వ పత్రి మొక్కను నాటేందుకు తీసుకెళ్తున్న వెంకటేశ్వరరావు దంపతులు

కూకట్‌పల్లి: ఆంగ్ల సంవత్సరం పురస్కరించుకుని ఆదివారం శిల్పా ఎన్‌క్లేవ్ పార్కులో ఎలక్ట్రికల్ ఉద్యోగ సంఘం నాయకుడు వెంకటేశ్వరరావు సతీ సమేతంగా బిల్వ పత్రి మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. అనంతరం ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా జానకి రామరాజు జన్మదిన వేడుకలు


జానకి రామరాజుచే కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ బీజేపీ నాయకులు జానకి రామరాజు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. హెచ్‌ఎంటీ శాతవాహననగర్ కాలనీలోని ఆయన కార్యాలయంలో డివిజన్ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, బీజేపీ నాయకులు పెద్ద సంఖ్యలో విచ్చేసి ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్టీసీ ఉద్యోగ, కార్మికులకు ఆటల పోటీలు

మియాపూర్: ఆర్టీసీ డిపో–1లో ఫార్మేషన్ డే సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులకు ఆటల పోటీలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డీఎం రామయ్య హాజరై పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేసి అభినందించారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 44 మందిపై కేసు

పటాన్‌చెరుటౌన్: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన 44 మందిపై కేసులు నమోదయ్యాయి. పటాన్‌చెరు పట్టణం, మండలంలో మూడు చోట్ల వాహన తనిఖీలు నిర్వహించారు. పటాన్‌చెరు సీఐ వేణుగోపాల్‌రెడ్డి, ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపిన వివరాలు.. శనివారం అర్ధరాత్రి మద్యం తాగి పట్టుబడిన 44 మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

గచ్చిబౌలి: మాదాపూర్‌లోని శిల్పారామంలో నూతన సంవత్సరం మొదటి రోజును పురస్కరించుకొని నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ముంబై నుంచి వచ్చిన సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత సతీష్‌కుమార్ బృందం వారిచే తాళవాద్య కచేరి, రేవతి సుబ్రహ్మణ్యం బృందం వారిచే భరత నాట్యప్రదర్శన, కుమారి మీథ బృందం కథక్ నృత్య ప్రదర్శన, ప్రీతిమహాపాత్రో బృందం ఒడిస్సీ నృత్య ప్రదర్శనలను అందరినీ కట్టిపడేశాయి. పెద్ద సంఖ్యలో సందర్శకులు తిలకించారు.



ఘనమైన.. వీడ్కోలు వెల్‌కమ్


రెయిన్‌బో విస్టాస్ ఫేజ్–2లో నిర్వహించిన వేడుకల్లో...


భక్తులతో కిటకిటలాడుతున్న కూకట్‌పల్లిలోని అయ్యప్ప ఆలయం

ఆటపాటలతో 2022కు బైబై.. భక్తిశ్రద్ధలతో 2023కి హాయ్..హాయ్..


న్యూఇయర్ కేక్‌ను కట్ చేస్తున్న రెయిన్‌బో విస్టాస్ ఫేజ్–2 అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి తదితరులు


మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు బండారి ప్రవీణ్‌గౌడ్, మహేష్ గౌడ్

- కూకట్‌పల్లి నియోజకవర్గంలో పరిధిలోని సందడిగా థర్టీఫస్ట్, న్యూఇయర్ వేడుకలు
- థర్టీఫస్ట్‌తో ఆటపాటలతో ఆనందాల నడుమ మధుర స్మృతుల నెమరు
- న్యూఇయర్‌లో అంతా మంచి జరగాలని భక్తిశ్రద్ధలతో మొక్కులు

కూకట్‌పల్లి: నూతన సంవత్సరం–2023 సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. 2022 చివరి రోజైన డిసెంబర్ 31వ తేదీ శనివారం చిన్నారులు, యువత, పెద్దలు, మహిళలు ముఖ్యంగా స్నేహితులు ఒకచోట చేరి డీజే పాటలతో నృత్యాలు, వివిధ సంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు జరుపుకుని సందడిగా గడిచి గతేడాదికి ఘనమైన వీడ్కోలు పలికారు. అనంతరం కేక్‌లు కట్ చేసి బాణాసంచాలు పేల్చి న్యూఇయర్‌కు కలర్‌ఫుల్‌గా స్వాగతం పలికారు.

వాకిళ్లు కలర్‌ఫుల్..

2023 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మహిళలు తమ తమ ఇళ్ల ముందు వాకిళ్లలో వివిధ రకాల కలర్లతో రంగవల్లులను పోటాపోటీగా వేశారు. ఆదివారం ఉదయం 12.30 గంటల నుంచే కొందరు మహిళలు రంగవల్లులు వేయడం ప్రారంభించి పూర్తి చేయగా మరికొందరు ఉదయాన్నే లేచి సుమారు 8 గంటల వరకు తమ వాకిళ్లను అందంగా తీర్చిదిద్దారు.

ఆలయాలు కిటకిట...

2023 ఆదివారం 1వ తేదీ ఉదయాన్నే లేచి స్నానాలు ఆచరించి దేవాలయాలకు కుటుంబ సమేతంగా క్యూ కట్టారు. ఈ ఏడాది అంతా మంచి జరగాలని తమతమ ఇష్ట దేవతలకు మొక్కులు చెల్లించుకుని తమ కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా పలు కాలనీ, బస్తీల అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేలకు, కార్పొరేటర్లకు పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరమంతా ప్రజలంతా సంతోషంగా గడపాలని, ఎవరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు కోరారు.


న్యూఇయర్ కేక్ కట్ చేస్తున్న అల్లాపూర్ బీఆర్‌ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు మస్తాన్ రెడ్డి


ఓల్డ్‌బోయిన్‌పల్లి: కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతున్న కార్డ్ సంస్థ ఫౌండర్ సుమన్ మల్లాది


ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ తదితరులు


ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి న్యూఇయర్ విషెస్ చెబుతున్న వివేకానందనగర్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సంజీవరెడ్డి నాయకులు చంద్రమోహన్ సాగర్, ఆంజనేయులు, రమణరెడ్డి, శివసాగర్


ఓల్డ్‌బోయిన్‌పల్లి: ఎల్‌బీనగర్‌లోని బాలాంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్


కేపీహెచ్‌బీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న అసోసియేషన్ సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు


అల్లాపూర్ కార్పొరేటర్ సబిహా బేగంకు శుభాకాంక్షలు తెలుపుతున్న జన ప్రియనగర్ కమిటీ అధ్యక్షుడు రాజయ్య, ఆర్‌కే సొసైటీ అధ్యక్షులు సుభాన్ తదితరులు


న్యూఇయర్ కేక్ కట్ చేస్తున్న ఏజెంట్లు, పేపర్ బాయ్స్


మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న అవంతినగర్ తోట సంక్షేమ సంఘం అధ్యక్షుడు గార్లపాటి మోహన్‌రెడ్డి తదితరులు


ఓల్డ్‌బోయిన్‌పల్లి: మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలుపుతున్న టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి తదితరులు

పండిత పరిషత్ డిమాండ్ల ఆమోదానికి కృషి

ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి

కూకట్‌పల్లి: రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ భాషా పండితుల కోసం నిజాయితీగా చేస్తున్న సేవ అభినందనీయమని, భాషా పండితుల సమస్యలను త్వరలోనే పరిష్కరించి విద్యాశాఖను మరింత పటిష్టం చేస్తామని శాసనమండలి సభ్యుడు, రైతు బంధు సమన్వయ సమితి రాష్ట్ర చైర్మన్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా ఆయన క్యాంపు కార్యాలయంలో ఆర్‌యూపీపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి అబ్దుల్లా ఆధ్వర్యంలో సంఘం సభ్యులతో ఆయన సమావేశం అయ్యారు. 20 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న న్యాయమైన పండిత పరిషత్ డిమాండ్లను ప్రభుత్వం ఆమోదించేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీకి మొక్కని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర కోశాధికారి వీఎస్ఎస్ శర్మ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎండీ హమీద్‌ఖాన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎండీ సాబీర్ పాషా, ఘనపురం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రెడ్డికి మొక్కను అందజేసి న్యూఇయర్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్‌యూపీపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ అబ్దుల్లా తదితరులు

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి


ప్రమాణస్వీకారంలో సంజీవరెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతున్న సబిహాబేగం

మోతీనగర్: సంక్షేమ సంఘాలు స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని అల్లాపూర్ కార్పొరేటర్ సబిహా బేగం పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ చంద్రాగార్డెన్‌లో ఇటీవల నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం అధ్యక్షుడు పెసరి సంజీవరెడ్డి ప్యానల్‌తో ఆదివారం ఆమె ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. తాను గత ఏడేళ్లుగా సుమారు రూ.10 కోట్ల నిధులతో పలు మౌలిక వసతుల కోసం వెచ్చించామన్నారు. ప్రతి బస్తీ, కాలనీల్లో పర్యటించినప్పుడు తన దృష్టికి వచ్చిన సమస్యలే కాకుండా మిగిలిన సమయంలో సంక్షేమ సంఘం సభ్యులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను కూడా పరిష్కరించానన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాటికొండ సంజీవ్, కోశాధికారి జి.వెంకటరమణ, ఉపాధ్యక్షుడు ఎస్.రాజశేఖర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఎం.నిశాంత్‌తో పాటు మాజీ అధ్యక్షుడు పి.శ్రీనివాసరావు, చేకూరి హనుమంత నాయుడు, పి.విఠల్ రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.


కనక చంద్రంకు శుభాకాంక్షలు తెలిపిన ఏకాంత్ గౌడ్


భాస్కర్‌రావుకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గాంధీ

పుట్టిన రోజు శుభాకాంక్షలు

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్ కమల ప్రసన్ననగర్ మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత బూత్ అధ్యక్షుడు కనక చంద్రంకు ఆదివారం రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు ఏకాంత్‌గౌడ్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తిరుపతిరెడ్డి, సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, చంద్రం తదితరులు ఉన్నారు.

గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావుకు...

వివేకానందనగర్ కాలనీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావుకు పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

క్రీడాకారుడికి ఆర్థిక సాయం

పటాన్‌చెరుటౌన్: నేషనల్ క్రాస్ కంట్రీ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైన క్రీడాకారుడికి పటాన్‌చెరు సీఐ ఆర్థిక సాయం అందించారు. నల్గొండ జిల్లా నిడమనూరు మండలం ముకుందాపురంకు చెందిన ధనుష్ అస్సాం రాష్ట్రం గుహవాటిలో ఈ నెల 7, 8 తేదీల్లో జరగబోయే పోటీలకు ఎంపికయ్యాడు. పోటీలకు వెళ్లేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతుండగా స్పందించిన సీఐ వేణుగోపాల్‌రెడ్డి విమాన టిక్కెట్, హోటల్ ఖర్చులకు సాయం అందించారు. పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్రానికి పేరు తేవాలని సూచించారు.


శ్రీవివేకానందనగర్‌లోని శ్రీ భూనీల సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం.


ప్రత్యేక అలంకరణలో స్వామివారు

ముక్కోటి ఏకాదశికి.. ఆలయాలు ముస్తాబు


ముస్తాబవుతున్న పాండురంగ నగర్‌లోని శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవాలయం

- కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీలు నిమగ్నం
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు
- ఉదయం నుంచే మహా విష్ణువు, శ్రీవారి దర్శనం

మోతీనగర్: సూర్యుడు దక్షిణాయణం నుంచి ఉత్తరాయణంకు మారే ముందు వచ్చే శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అంటారు. ఈ రోజున వైకుంఠంలో వాకిళ్లు తెరిచి ఉంటాయని భక్తులు నమ్ముతారు. ఉత్తర ద్వారం వద్ద భక్తులు తెల్లవారుజాము నుంచే వేచి ఉంటారు. ముక్కోటి ఏకాదశి రోజున మహా విష్ణువు గరుడ వాహనుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగి వచ్చి భక్తులకు దర్శనమిస్తాడని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమానమని భక్తులు పవిత్రంగా భావిస్తారు. గతేడాది డిసెంబర్ 16 నుంచి ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా జనవరి 2వ తేదీ సోమవారం (నేడు) ముక్కోటి ఏకాదశికి కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలోని ఆలయాలు ముస్తాబయ్యాయి.

ఆలయాల్లో సకల ఏర్పాట్లు...

ముక్కోటి ఏకాదశి పర్వదినంను పురస్కరించుకుని కూకట్‌పల్లి జోనల్ పరిధిలోని శ్రీవారి ఆలయాల్లో ఆయా ఆలయ కమిటీలు ఏర్పాట్లు ముమ్మరం చేశాయి. ఇందులో భాగంగా ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శ్రీవారి దర్శనంతో పాటు ఉత్తర ద్వార దర్శనం చేయించేందుకు క్యూలైన్లను ఏర్పాటు చేశారు.

ఘనంగా నిర్వహిస్తున్నాం



శ్రీవివేకానందనగర్‌లో సుమారు దశాబ్దంన్నర క్రితం శ్రీభూనీల సమేత శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మించాం. నాటి నుంచి నేటి వరకు వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నాం. అంతేకాకుండా శ్రీవారి ఆలయంలో ప్రతి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నాం.

– పి.శ్రీనివాస్‌యాదవ్, ఆలయ ఫౌండర్ చైర్మన్

పూజలు ఇలా...

- 2వ తేదీ సోమవారం ఉదయం 4.15 గంటలకు వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం, శ్రీవారికి విశేష అలంకరణతో స్వామి వారి దర్శనం, ఉదయం 11.30 నిమిషాలకు సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతములు నిర్వహించనున్నట్లు పాండురంగానగర్‌లోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవాలయం కార్యనిర్వాహణాధికారి జీఏకే కృష్ణ తెలిపారు.
- అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానందనగర్‌లో గల శ్రీ భూనీల సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయం నిర్మించినప్పటి నుంచి వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనం నిర్వహిస్తున్నామని ఆలయ ఫౌండర్ చైర్మన్ పులిగొళ్ల శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఇందులో భాగంగా శ్రీవారికి విశేష పూజలు నిర్వహించి అదే రోజు సాయంత్రం 6 గంటలకు బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీ రామశరణ్ గురూజీ ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి శతసహస్ర తులసి అర్చన అనంతరం శ్రీ వివేకానందనగర్‌లోని పురవీధుల్లో అంగరంగవైభవంగా స్వామివారి ఊరేగింపు నిర్వహిస్తారు.

శ్రీరంగనాయక స్వామి ఆలయం...


గర్భాలయంలోని మూలవిరాట్

కొండలు.. పచ్చని చెట్లు... చెరువుల మధ్య ఎనిమిది వందల యేళ్ల చరిత్ర గల స్వయంభూగా వెలిసిన కూకట్‌పల్లి రంగనాయక చెరువు సమీపంలోని శ్రీరంగనాయక స్వామి ఆలయం ముక్కోటి ఏకాదశికి ముస్తాబైంది. ఇందులో భాగంగా ఆలయంలో సోమవారం వైకుంఠ ద్వార దర్శనం, 7న తులసి దళార్చన, 11న కుడార్పై, 14న గోదా రంగనాయక స్వామి కల్యాణం వంటి పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.


నాగ శేషుడిని దహనం చేసిన చోటనే ప్రతిష్టించిన శివలింగం